# ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

**నెల్లూరు,మార్చి 3,(నవభూమి):** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై ప్రజలు అందిస్తున్న అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ తో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ,జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి,డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 436 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 169,పోలీసు శాఖకు 61,మున్సిపల్‌శాఖకు సంబంధించి 36,సర్వేకు 36, పంచాయతీరాజ్‌శాఖకు 34,విద్యుత్ శాఖకు సంబంధించి 9 అర్జీలు అందాయి.ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## దెందులూరులో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**దెందులూరు మార్చి 3** దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది.1989 – 9 సంవత్సరం పదో తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమం శ్రీమతి గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాల నందు జరిగినది. 34 సంవత్సరాల క్రితం ఇదే పాఠశాలలో చదువుకుని ఇప్పుడు కలుసుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందని విద్యార్థినీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు అప్పట్లో పనిచేసిన పీఈటి గుళ్ళ ప్రసాద్ ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.జి మల్లికార్జున రావు హాజరైనారు. 34 సంవత్సరాల క్రితం పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు చాలామంది మరణించడం వల్ల మరణించడం జరిగినది, అలాగే అప్పటి విద్యార్థులు కూడా కొంతమంది మరణించడం జరిగినది, వారికి ఈ యొక్క సమావేశంలో సంతాపం వ్యక్తం చేసి నారు. హాజరైన ప్రతివారు వారి కుటుంబ విషయాలు, వారి పిల్లల భవిష్యత్తు గురించి మాట్లాడటం జరిగింది. రాబోవు రోజులలో ప్రతి సంవత్సరం కలుసుకునేటట్లు ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని విద్యార్థినీ విద్యార్థులు తెలియజేసినారు.. హాజరై, ఎస్ సింహాచలం, గుళ్లపూడి వెంకటేశ్వరరావు,అప్పటి విద్యార్థిని విద్యార్థులందరినీ అందరికి సమాచారం ఇచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించారు. అందరూ కలిసి ఆత్మీయ విందు ఆరగించారు

## ఘనంగా అత్యంత వైభవంగా కనుల పండుగగా జరిగి ముగిసిన శివరాత్రి ఉత్సవాలు



**దెందులూరు–నవభూమి:** జిల్లాలోనే అత్యంత ప్రాచీనమైన ప్రసిద్ధి చెందిన దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలో స్వయంభుగా వెలసిన శివాలయంలో శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కనుల పండుగ జరుగుతు సోమవారం ముగిశాయి .దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కుమార్తె చింతమనేని నవ్యమ్మ శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు చల్ల చింతలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్.మండల పార్టీ కార్యదర్శి నాగనబోయిన సత్యనారాయణ.ముమ్మడి మోహన్ రావు. టీడీపీ నాయకులు కమ్మ శివరామకృష్ణ.మొదుగుమూడి రాంబాబు.భారతీయ జనతా పార్టీ నాయకులు వేమన గణపతి. కొబ్బరికాయల వ్యాపార సంఘం మేస్త్రి మోదుగుమూడి రాంబాబు. తో పాటు పలువురు స్వామి వారిని దర్శించుకున్నారు.చింతమనేని ప్రభాకర్ కుమార్తె. చింతమనేని నవ్యమ్మ కు ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. రాత్రి పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు ప్రముఖులు శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారిని దర్శించుకున్నారు కోలాటం భజన పలు సాంస్కృతి కార్యక్రమాలు డ్యాన్స్ బేబీ డ్యాన్స్ సినీ మ్యూజికల్ నైట్ నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ జహీర్ అహ్మద్ జన్మదిన వేడుకలు

**దెందులూరు–నవభూమి:** తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి దెందులూరు నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు. దెందులూరు గ్రామానికి చెందిన టిడిపి నేత దెందులూరు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ జహీర్ అహ్మద్ జన్మదిన వేడుకలు దెందులూరు గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగాయి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ యాదవ కార్పొరేషన్ ఏపీ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్. దెందులూరు నియోజకవర్గం టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గార్పాటి కొండయ్య చౌదరి. గ్రామ టిడిపి అధ్యక్షుడు ఇప్పిలి వెంకటేశ్వరరావు. దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ తో పాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో జహీర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి షేక్ జహీర్ అహ్మద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు. పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు





## ఘనంగా శ్రీ సరమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు

◆ లింగపాలెంలో సరమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు ◆ 13 తేదీ నుంచి సరమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు





**దెందులూరు (లింగపాలెం) ఫిబ్రవరి 3** పశ్చిమగోదావరి జిల్లా మండల కేంద్రమైన లింగపాలెం గ్రామంలోని కౌండిన్య గోత్రానికి చెందిన బుర్రా వారి ఇంటి ఆడపడుచు గ్రామ దేవత శ్రీ సరమ్మ తల్లి జన్మించింది. ఆడపడుచు సరమ్మ తల్లి కి కృష్ణాజిల్లా తెర్లిక గ్రామానికి చెందిన పరసా నాగయ్య స్వామి తో వివాహం జరిగింది. సరసమ్మ వారి తల్లిదండ్రులకు ఏకైక సంతానం అయితే సరమ్మ తల్లి భర్త ఆయిన నాగయ్య స్వామి ఒక రోజు కల్లు గీచెందుకు చెట్టుపైకి ఎక్కడంతో పై నుండి కిందపడి మరణించాడు. ఈ సంఘటన చూసిన సర్రమ్మ తల్లి తట్టుకోలేక సత్యవంతురాలైన సరమ్మ తల్లి నాగయ్యతో కలిసి అగ్నిగుండం ప్రవేశం చేయాలని సతీసాహగమనం చేయిలని నిర్ణయించుకుంది. గ్రామ కరణం మరియు మనసుబు కొంతమంది గ్రామ పెద్దలకు నాకు అగ్నిగుండం ఏర్పాటు చేయాలని వారిని కోరడంతో వారు కల్లు అమ్ముకునే నీకు మేము అగ్నిగుండం ఏర్పాటు చేయడమేంటిని అవహేళన చేసి కించపరిచి అక్కడి నుండి వెళ్ళిపోతుండగా వారి కళ్ళు కనిపించలేదు.



దీంతో పెద్దలు సరమ్మ దగ్గరికి వచ్చి అమ్మ తప్పు అయిపోయింది అని అనడంతో సరమ్మ భర్త నాగయ్య స్వామితో కలిసి అగ్నిగుండ ప్రవేశానికి పెద్దలు కరణం మనసూబు ఏర్పాటు చేశారు. దీంతో అగ్నిగుండం వెలుగుతూ ఉండగా ఆ మంటల్లో నుండి నాగయ్య తండ్రి సరమ్మ తల్లి అంకమ్మ తల్లి ముగ్గురు దేవుళ్ళ రూపాలుగా ఆ గుండాన్ని చూస్తున్న వారికి కనిపించారు. కొన్ని రోజుల తర్వాత గ్రామ పెద్దలు కలలోకి అమ్మవారు ప్రత్యక్షమై వాళ్ళతో మాట్లాడి విగ్రహాలు చూపించారు. దీంతో గ్రామస్తులు శ్రీ సరమ్మ దేవాలయాన్ని నిర్మించారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం పాల్గొన శుద్ధ పౌర్ణమి రోజున గ్రామ దేవత సరమ్మ పుట్టింటి నుండి గ్రామ ఊరేగింపుతో అగ్నిగుండాన్ని తీసుకువచ్చి గుండం తొక్కిన తర్వాత ఉత్సవాలు ఐదు రోజులపాటు జరిపించేవాళ్లు అంత సత్యవంతురాలైన శ్రీ సారమ్మ పేరంటాల మ్మ తల్లి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూన్నామని అందుకోసం ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తుందని కమిటీ సభ్యులు తెలిపారు

## దెందులూరు హైస్కూల్లో కళావేదిక ప్రారంభం

◆ దాత ఆకుల నరసింహారావు ఉమాలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన కళావేదిక ప్రారంభం



**దెందులూరు మార్చి 3** దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి సంక్షేమానికి తాను పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్నారై ఆకుల నరసింహారావు ఉమా లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆకుల శ్రీధర్. ఆకుల వెంకట శివరామ ప్రసాద్ అన్నారు.శ్రీమతి గారపాటి హైమావతి దేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, నూతనంగా నిర్మించిన కీ,శే,శ్రీ శ్రీమతి ఆకుల నరసింహారావు, ఉమాలక్ష్మీ గార్ల కళావేదికను, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు అధ్యక్షతన,ఆకుల నరసింహారావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమంను ఆకుల వెంకట శివరామ ప్రసాద్. ఆకుల శ్రీధర్లు కళావేదికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీ బొత్స కనక కిషోర్ ఉపాధ్యాయులు ముళ్లపూడి వెంకటేశ్వరరావు. సిహెచ్ ఆశీర్వాదం ఆకుల రాంబాబు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దెందులూరు గ్రామంలో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు కనబరిచిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఆకుకూర నరసింహారావు ఉమా లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రశంస పత్రం నగదు బహుమతులను అందించడం జరుగుతుందని అన్నారు దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థులు సౌకర్యార్థం హైస్కూల్ ఆవరణలో ఆకుల నరసింహారావు ఉమా లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించిన కళావేదికను వారు ప్రారంభించారు



## మహిళలందరూ ఆత్మ రక్షణ నైపుణ్యాలు కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, మార్చి 03 నవభూమి:** ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవడం లో మహిళలే స్వయంగా ఆత్మ రక్షణ నైపుణ్యాలు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మహిళాలోకానికి పిలుపునిచ్చారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఆరు నుంచి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థినులకు ఆత్మ రక్షణ నైపుణ్యాలను నేర్పించే అనంత ఆత్మరక్షణ కార్యక్రమాన్ని సోమవారం నగరంలోని విద్యుత్ నగర్ లో ఉన్న శ్రీకృష్ణదేవరాయ మున్సిపల్ హైస్కూల్లో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేవలం విద్యార్థులకే కాకుండా మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినుల తల్లులను కూడా ఇందులో భాగస్వాములను చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే ఆత్మరక్షణ, మానసిక ధైర్యం తదితర అంశాలపై విద్యార్థులకు, యువతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 495 ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి చదువుతున్న 45,640 మంది విద్యార్థులకు 20 సెషన్లలో ఈ నైపుణ్యాలను నేర్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులతోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు ఈ నైపుణ్యాలు నేర్చుకోవాలని ఈ కార్యక్రమం తర్వాత కూడా వారు నిత్యం విద్యార్థినులకు ఈ మెలకువలను బోధించాలని పిలుపునిచ్చారు. అవసరమైన మేరకు ఇంకా ప్రతి మహిళ ఆత్మ రక్షణ మెలకువలను నేర్చుకునేలాగా కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు అవసరమయ్యే నిధులను కూడా మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆడది అబల కాదు సబల అని నిరూపించేలాగా అనంత మహిళా శక్తి ఆత్మరక్షణ నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు.సమగ్ర శిక్ష ఏపీసి శైలజ మాట్లాడుతూ సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ విద్యార్థులకు అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల పరీక్షల సన్నద్ధతకు ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా సజావుగా కార్యక్రమాలను పూర్తిచేసేలా ఇన్స్ట్రక్టర్లతో ప్రధానోపాధ్యాయులు సహకరించి కార్యక్రమం విజయవంతం అయ్యేలా డాలని ఏపీసి జిల్లాలోని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం అనంతపురం తహసిల్దార్ హరికుమార్, ఎంఈఓ వెంకటస్వామి తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంవో గోపాలకృష్ణ, ఏఎమ్ఓ చంద్రశేఖర్ రెడ్డి, గురువుని కృష్ణ, నారాయణస్వామి, పాఠశాల హెచ్ఎం శామ్సన్ కుమార్, శిక్షణ నిర్వాహకులు మురళి, రవి, స్వరాజ్యలక్ష్మి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి భానుజా తదితరులు పాల్గొన్నారు.





## అత్యుత్తమైన నాణ్యమైన క్రమశిక్షణ కలిగిన విద్యను అందించడమే ప్రతిభ సాయి కాలేజీల లక్ష్యం

### ఎక్కువ ఖర్చుతో నాణ్యమైన అత్యంత టెక్నాలజీతో విద్య అందించడమే మా యొక్క ప్రతిభ సాయి కాలేజీల ప్రత్యేకత









**దెందులూరు–నవభూమి:** లింగపాలెం మండలం తో పాటు ధర్మాజీగూడెం శివారు ప్రాంతాల్లో విశాలమైన ప్రాంగణంలో అత్యంత టెక్నాలజీతో నాణ్యమైన విద్యను అతి తక్కువ ధరకే అందిస్తూ విద్యను వ్యాపారంలా కాకుండా విద్యాభివృద్ధికి విద్యారంగా అభివృద్ధికి కృషి చేస్తున్నామని ధర్మాజీగూడెం ప్రతిభ మరియు సాయి కాలేజీ సంస్థల అధినేత అధినేత్రి కోసూరి సుజాత కుమారి అన్నారు. విద్యారంగం తో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే విధంగా మారుతున్న కాలానికి అనుగుణంగా నాణ్యమైన విద్యను అందిస్తూ మంచి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని ధర్మాజీ గూడెం కు చెందిన ప్రతిభ కాలేజీ, సాయి కాలేజీ అధినేత కోసూరి సుజాత కుమారి అన్నారు. సోమవారం ప్రతిభ సాయి కాలేజీ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోవాలని ఆమె ఆకాంక్షించారు. ఉత్తమ అధ్యాపకులచే నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మా కళాశాల పనిచేస్తుందని ,సువిశాల వాతావరణం లో అత్యున్నతమైన హంగులతో కళాశాల రూపొందించబడినదిని, ధర్మాజీ గూడెం పరిసరాల ప్రాంతాల విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పేద మధ్యతరగతి వారు సైతం తమ కాలేజీలో చదివే విధంగా బోధన అందిస్తున్నామని అన్నారు ఈ కాలేజీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చిన్న చిన్న వ్యాపార పరిశ్రమల వల్ల యువతకు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు

### గంగన్నగూడెంలో దీపక్ సీడ్స్ ఫ్యాక్టరీని ప్రారంభించిన చింతమనేని

### చిన్న పరిశ్రమలకు ప్రభుత్వం సహకారం తప్పనిసరిగా ఉంటుంది

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్







**దెందులూరు–నవభూమి:** చిన్న చిన్న పరిశ్రమలు ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం వల్ల స్థానికులకు నిరుద్యోగులకు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగ ఉంటాయని ఉపయోగపడతాయని దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ అన్నారు. సోమవారం దెందులూరు మండలం గంగన్నగూడెం గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన దీపక్ సీడ్స్ మొక్కజొన్న ప్లాంట్ పరిశ్రమను దీపక సీడ్స్ ప్లాంట్ చైర్మన్. ప్రముఖ వ్యాపారవేత్త గంగన్నగూడెం గ్రామానికి చెందిన ప్రముఖులు ఉప్పలపాటి మాణిక్యాలరావు ఆధ్వర్యంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మొక్కజొన్న ప్లాంట్ వల్ల అటు రైతులకు ఇటు యువతకు నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు అవుతుందని దానికి తోడు గ్రామాలు. మండలాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త గంటా ప్రసాద్ రావు. గంగన్నగూడెం సర్పంచ్ ఉప్పలపాటి లక్ష్మణరావు. టిడిపి కీలక నేత వెన్నమనేని రాజా. సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు పలువురు ప్రముఖులు ఉన్నారు

# కాటికాపర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కోసిగి మార్చి3(నవభూమి )** స్మశానంలో గుంతలు తీసి, పూడ్చే కాల్చే కాటికాపర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కెవిపిఎస్ మండల కార్యదర్శి హనుమంతు కోరారు. సమస్త వృత్తులను గుర్తించి సహకారం అందిస్తున్న పాలకులు ఎవరు చనిపోయిన భుజాన్ని ఎత్తుకుని మోసి గుంతలు తీసి పూడుస్తూ కర్రల పేల్చి కాలుస్తున్న కాటికాపర్లు ఈ ప్రభుత్వానికి ఎందుకు గుర్తుకు రావడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తాతల ముత్తాతల కాలం నుండి చేస్తూ వస్తున్న మా వృత్తికి ఎలాంటి ఆదరణగానే గుర్తింపు గానీ ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .ఈ వృత్తిని కొనసాగించే క్రమంలో నా అనేక రకాల అవమానాలు పడుతూ సహిస్తూ సమాజ అవసరాలరీత్యా అలానే వృత్తిని కొనసాగిస్తూ వస్తున్నామని నేటికి హక్కులు లేని వాళ్ళగానే ఉన్నామని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్మశానంలో వృత్తి చేస్తున్న వారందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి నాలుగవ తరగతి ఉద్యోగులుగా నియమించాలని వారందరికీ ఎనిమిది వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని కాటికాపర్లకు ప్రమాద బీమా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని వృత్తిదారుల పిల్లలకు ప్రైవేటు విద్యా సంస్థలు ఉచితంగా విద్యను అందించాలని స్మశానానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి స్మశానంలో బోర్లు వేయించి నిర్మించి ఇవ్వాలి తదితర సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరండిమాండ్లతో కూడిన వినతిపత్రం ను తహశీల్దార్ రుద్ర గౌడ్ కు మరియుఎంపీడీవో వెంకటేశ్వర్లు కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జేజప్ప ఈరన్న ఫిలిప్ ప్రకాష్ నరసయ్య పాల్గొన్నారు.



# ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించండి.. ప్రమాదాలను నివారించండి

## శాసనమండలిలో గళంవిప్పిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,మర్చి 3,(నవభూమి)::** చెన్నై నుంచి విజయవాడ నేషనల్ హైవే దగ్గర ఉన్న నెల్లూరు చింతా రెడ్డిపాలెం క్రాస్ వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని... ప్రమాదాలను నివారించేందుకు వెంటనే ఆ ప్రాంతంలో ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించి.. సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని, అలాగే నెల్లూరులో పలు సమస్యలపై శాసన మండలిలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గళంవిప్పారు.నెల్లూరు చింతారెడ్డిపాలెం నేషనల్ హైవే జంక్షన్ వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందన్నారు.అటు నెల్లూరు నుంచి చెన్నై విజయవాడ వైపు వెళ్లే అధిక వాహనాలు ఈ జంక్షన్ గుండా ప్రయాణాలు సాగించడంతో పాటుగా.. పెద్ద ఎత్తున వాహనాలు ఈ మార్గం గుండానే నెల్లూరు నగరంలోకి ప్రవేశిస్తుంటాయని తెలిపారు.ట్రాఫిక్ రద్దీ కారణంగా ఇక్కడ ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుని ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.ఈ ప్రాంతంలో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయడంతో పాటు.. ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించే విధంగా సత్వరమే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి కోరారు.

# అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న కమిషనర్ సూర్య తేజ





**నెల్లూరు,మార్చి 3,(నవభూమి)::**మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్ జైపూర్ నగరంలో ఈనెల 3నుంచి 5వ తేదీ వరకు మూడు రోజులపాటు జరుగుతున్న ఏషియా పసిఫిక్ 3ఆర్ అంతర్జాతీయ సదస్సులో కేంద్ర అర్బన్ అఫైర్స్ శాఖా మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో కలిసి నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ సోమవారం పాల్గొన్నారు.మొత్తం 38 దేశాల నుంచి ప్రతినిధులు సమావేశంలో పాల్గొని వ్యర్ధాల నిర్వహణ అంశంపై వివిధ దేశాలలో చేపడుతున్న విధానాలను చర్చించారు.మూడు రోజులపాటు జపనీస్ సిటీస్,ఇండస్ట్రీస్ పవర్, ది అర్బన్ గ్రోత్ ఆఫ్ ఇండియా,ప్రైవేట్ కంపెనీస్, స్టార్ టాప్స్,పబ్లికేషన్ తదితర అంశాలపై పార్ట్నర్ ఏజెన్సీ లతో చర్చలు జరపనున్నారు.రెడ్యూస్,రీ యూజ్, రీసైకిల్ (3ఆర్ )విధానాలను తప్పని సరిగా అన్ని దేశాల్లో అమలు చేసే విధంగా అన్ని దేశాల ప్రతినిధులు ఆలోచనలను విశ్లేషించారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వైసిపి నాయకులను పరామర్శించిన వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు

## యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న వై.ప్రదీప్ రెడ్డి

**కౌతాళం, మార్చి03(నవభూమి):** మండలంలోని ఉరుకుంద గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు దొసల పెద్ద అయ్యప్పను ఆదివారం వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పి. మురళీ మోహన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పెద్ద అయ్యప్ప ఆరోగ్య విషయాలను వై.ప్రదీప్ రెడ్డి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అయ్యప్ప త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుదని భరోసానిచ్చారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తగిన

# నిధులు మంజూరు చేయండి

- రాష్ట్రవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- గత ప్రభుత్వ హయాంలో నాడు.... నేడు కింద ఆగిపోయిన పాఠశాలల భవనాలను
- పునః ప్రారంభించాలని కోరిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి



**అనంతపురం మార్చి 03 నవభూమి** పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. అసెంబ్లీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై, ప్రభుత్వం దృష్టికి ఈ సభ ద్వారా తీసుకొచ్చారు. సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ,విద్యారంగంలో ప్రక్షాళన తీసుకురావాలనే మంచి ఉద్దేశ్యంతో విద్యా శాఖ లో సమూలమైన సమగ్రమైన మార్పు తీసుకొస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యంగా సత్యసాయి జిల్లాలోని మా పుట్టపర్తి నియోజకవర్గం లో ప్రైమరీ ,అప్పర్ ప్రైమరీ ,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ,జిల్లా పరిషత్ హై స్కూల్స్, కేజీబీవీ ,మోడల్ స్కూల్ అన్ని కలిపి సుమారు 319 దాకా ఉన్నాయని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఇందులో సుమారు 57 పాఠశాలలకు ప్రహరీ గోడలు లేవని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుపోయారు. వాటి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి తగిన నిధులు కేటాయించి సకాలంలో వాటి ప్రహరీ గోడలు నిర్మాణం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో నాడు... నేడు ద్వారా ప్రభుత్వ స్కూల్స్ భవన నిర్మాణ పనులు జరిగాయని ,అందులో చాలా వరకు సిమెంట్ లేకపోవడం ,తగిన నిధులు లేక పోవడంతో అవి అసంపూర్తిగా ప్రభుత్వ పాఠశాల భవనాలు అలాగే ఆగిపోయాయి .వాటిని ఈ ప్రభుత్వం ద్వారా మళ్ళీ పునః ప్రారంభించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు .అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గం లోని సుమారు 106 పాఠశాలల పై కప్పు శిథిలావస్థకు చేరుకుని వర్షాకాలంలో లీకేజ్ అవుతున్నాయని,ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు .అంతేకాకుండా విద్యార్థులకు సరిపడే తరగతి గదులు లేవని వీటికి అదనపు తరగతి గదులు నిర్మాణానికి తగిన నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా మానియోజకవర్గంలోని 14 ప్రభుత్వ పాఠశాలలో వంటగదులు లేవని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. విద్యార్థులు మంచినీళ్లు త్రాగేందుకు మరో 38 పాఠశాలలో త్రాగునీటీ శుద్ధి కేంద్రాలు ఎంతో అవసరమని వాటిని తక్షణం ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులకు నీటి దాహార్తి తీరుతుందని మంత్రిని కోరారు. అదే విధంగా పాఠశాలల్లో అత్యంత ప్రధానమైన సమస్య మరుగుదొడ్ల సమస్య అన్నారు. సుమారు 11 పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటి నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించారు. పుట్టపర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే అడిగిన సమస్యలను దశలవారీగా ప్రభుత్వం పనులు చేపడుతుందని తెలిపారు. రాష్ట్రంలో ని ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణానికి సుమారు 3000 కోట్లు పైగా నిధులు అవసరమవుతాయని మంత్రి సభ దృష్టికి తీసుకొచ్చారు అయితే మనబడి మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణ పనులకు చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు అదేవిధంగా వన్ స్టార్ టూ స్టార్ గ్రేడింగ్ ప్రకారం పాఠశాలల అభివృద్ధికి ముందుకు వెళ్తామని తెలిపారు . ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు అదేవిధంగా వర్షాకాలంలో పాఠశాల పైకప్పు లీకేజ్ అవుతున్న పాఠశాలల భవనాలను త్వరగా మరమత్తు పనులు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు ఇస్తామని వెల్లడించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు ,వంట గదులు ,మరుగుదొడ్లు నిర్మాణం జరిగేలా ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు మంత్రి నారా లోకేష్ ప్రభుత్వం ద్వారా వెల్లడించారు.

## 11 మంది పిల్లలకు

# వినికిడి యంత్రాల పంపిణీ

**అనంతపురం మార్చి 03 నవభూమి** ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ బాల ఆరోగ్య కేంద్రం కార్యక్రమం జిల్లా త్వరిత చికిత్స కేంద్రం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అనంతపురం లో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. జి. నారాయణస్వామి ఆధ్వర్యంలో బర్త్ డిఫెక్ట్ మాసోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వినికిడి లోపం గల బాల బాలికలకు వారి తల్లిదండ్రులకు పుట్టుకతో వచ్చు లోపాలపై అవగాహన కల్పించి తదుపరి వినికిడి లోపం గల 11 మంది పిల్లలకు వినికిడి యంత్రాలను అందించడమైనది. డాక్టర్ నారాయణస్వామిమాట్లాడుతూ ఈ త్వరిత చికిత్స కేంద్రం నందు అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు పుట్టుకతో వచ్చు లోపాలను త్వరితంగా సకాలంలో గుర్తించి అవసరమైన వారికి తదుపరి చికిత్సలు వినికిడి యంత్రాలు మరియు రిహాబిలిటేషన్ ఇవ్వడం జరుగుతోందన్నారు . తదుపరి ఈ ఎన్ టీ హెచ్ ఓ డి డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా త్వరిత చికిత్స కేంద్రం పుట్టుకతో వచ్చు లోపాలు గల పిల్లలకు సకాలంలో చికిత్సలు అందించడం ద్వారా ఎంతో మంది పిల్లలను శాశ్వత వికలాంగులు కాకుండా నివారిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ప్రారంభమైన 2017 సంవత్సరం నుంచి ఈ చికిత్స కేంద్రం నందు 4298 పిల్లలకు వినికిడి లోప సమస్య ఉన్నట్లు గుర్తించడం జరిగింది . అందులో బెరా పరికరం ద్వారా 1937 మందిని ,పి టి ఏ పరికరం ద్వారా 1337 మందిని ,ఓఏఈ ద్వారా 974 మందిని పరీక్షించడం జరిగినది.ఈ కార్యక్రమం జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్. నారాయణస్వామి మాట్లాడుతూ పుట్టుకతో వినికిడి లోపం గల 344 మంది పిల్లలను గుర్తించి 11 మంది పిల్లలకు ఒక్కొక్కరికి రూపాయలు 18000 విలువ




గల వినికిడి నివారణ యంత్రాలు ఉచితంగా అందించాము. అంతేకాకుండా ఐదేళ్ల లోపు వయస్సు గల తీవ్రమైన వినికిడి లోపం గల ఇద్దరు పిల్లలకు ఉచితంగా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కాక్లియర్ ఇంప్లాంటేషన్ అనే సర్జరీ చేయించి వినికిడి లోపాన్ని నివారించాము.ఈ కార్యక్రమంలో డిఈ ఐ సి- మేనేజర్ రజిత, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. శ్రీవిద్య ,ఆడియాలజిస్ట్ గీత, సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారందరికీ శ్రీ ఆలంబన స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా భోజన సదుపాయం కల్పించారు.

# నిర్దిష్ట గడువులోపు పరిష్కారాలను అందించండి

**నెల్లూరు,మర్చి 3,(నవభూమి)::**నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లనుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దేశించిన గడువులోపు పరిష్కారం అందించాలని అధికారులను అదనపు కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు.అదనపు కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలు క్యాన్సిల్ అయిన వారికి వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించడంతోపాటు,ఆయా గృహాలను నూతన లబ్ధిదారులకు కేటాయించనున్నామని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ప్రజలనుంచి ఎక్కువగా రోడ్ల మరమ్మతు పనులు,నూతన రోడ్ల మంజూరు,నూతనంగా డ్రైను కాలువల నిర్మాణం కోసం విజ్ఞాపనలు అందుకున్నామని తెలిపారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి అసెస్మెంట్ నెంబర్లలో చిన్నపాటి సవరణలు,మార్పు, చేర్పులను గురించి ఎక్కువగా వినతులు అందుకున్నామని వెల్లడించారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి రోడ్డు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల గురించి, మార్టగేజ్ విడుదల గురించి అర్జీలు అందుకున్నామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ - 9,హౌసింగ్ - 17,టౌన్ ప్లానింగ్ - 9, రెవెన్యూ - 1,పబ్లిక్ హెల్త్ - 4,డి.ఈ.ఓ - 1,మొత్తం - 41 ఫిర్యాదులను అందుకున్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య,సి.పి పద్మజ,మేనేజర్ ఇనాయతుల్లా,ఇతర అన్ని విభాగాల అధికారులు,సూపరెంటెండెంట్ లు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ బీవీ విగ్రహాలను ఏర్పాటు చేయాలి





**ఎమ్మిగనూరు,మార్చి 03(నవభూమి):** పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మరియు మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేయాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి రంగయ్య పేర్కొన్నారు.పట్టణంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డికి మరియు మున్సిపల్ కమిషనర్ లకు నందమూరి తారక రామారావు మరియు బివి మోహన్ రెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేయాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి రంగయ్య,టిడిపి నాయకురాలు సి విజయలక్ష్మి లు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని దశాబ్దాలుగా ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి విగ్రహ ఏర్పాటు చేయాలని,ఎందుకంటే రాష్ట్రంలో ఎక్కువ మెజార్టీ చేనేతలు ఉండే చేనేతపురి.ఎమ్మిగనూరు మహానగరంగా ఏర్పాటు చేయటంలో అభివృద్ధి కార్యక్రమాలలో సంక్షేమం,వ్యాపార,వైద్య పరంగా అన్ని రకాలు అభివృద్ధి చేసి,దాదాపు దశాబ్దాలుగా రాయలసీమ ప్రాంతంలో అన్ని జిల్లాలు మరియు అన్ని నియోజకవర్గాలు ఎమ్మిగనూరు వైపు చూసే విధంగా అభివృద్ధి చేసిన ఘనత,ఖ్యాతి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు.మళ్లీ ఈరోజు దౌర్భాగ్యస్థితి ఏమంటే ఎమ్మిగనూరులో ఎన్టీఆర్,బివి మోహన్ రెడ్డి విగ్రహాలు లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు.ఇప్పటికైనా తక్షణమే శ్రీనివాస కూడలి నందు మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి విగ్రహము మరియు శివ కూడలి నందు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ లకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు.ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాలు,కుల సంఘాలు, సామాన్య ప్రజలు తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.తక్షణమే అధికారులు స్పందించి ఎన్టీఆర్, బీవీ మోహన్ రెడ్డి విగ్రహాలకు భూమి పూజకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.లేనిపక్షంలో సామాన్య ప్రజానీకమంతా కలిసి భూమి పూజ చేయవలసి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలి:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**కృష్ణాజిల్లా గుడివాడ–నవభూమి:** అసెంబ్లీలో ఎమ్మెల్యే రాము కామెంట్స్:- రాష్ట్రంలో గుంతలు లేని రహదారుల కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది.ఇప్పటికే వేలాది కిలోమీటర్లు మేర రోడ్లపై గుంతలు పూడ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్ల అభివృద్ధి లేకపోవడంతో... గుడివాడ నియోజకవర్గంలో సమస్య తీవ్రంగా ఉంది. అనేక ప్రాంతాల్లో ప్రధాన రహదారులు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి.గుడివాడ ప్రాంతంలోనీ అనేక రోడ్లకు...ఇరువైపులా కాలువలు ఉండడంతో సమస్య తీవ్రత అధికంగా ఉంటుంది. రోడ్ల సమస్యలను పరిష్కరించడంలో గుడివాడను ప్రత్యేకంగా గుర్తించాలని ఎమ్మెల్యే రాము అన్నారు.సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అధిక నిధులు మంజూరు చేయాలని సభా వేదికగా విజ్ఞప్తి చేస్తున్నాను.ప్రధాన రోడ్ల సమస్యలను అసెంబ్లీలో వివరించిన ఎమ్మెల్యే రాము..గుడివాడ నియోజకవర్గంలో ప్రధానంగా గుడివాడ బైపాస్ రోడ్డు, గుడివాడ - పోలుకొండ, పోలుకొండ - ఇలపర్రు, రహదారులు. గుడ్లవల్లేరు - ముదినేపల్లి, సిద్ధాంతం - పెద్దఎడ్లగాడి రహదారులు మరియు పెంజెండ్ర,తట్టివర్రు రోడ్ల అభివృద్ధికి నీధులు మంజూరు చేయాలి. నిధుల కేటాయింపులో గుడివాడకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటున్నాని అన్నారు..

# తడి పొడి చెత్త సేకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి:జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ



**మచిలీపట్నం: మార్చి 03 :-** జిల్లాలో తడి పొడి చెత్త సేకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లా పంచాయతీ అధికారులతో తడి పొడి చెత్త సేకరణ, ఎమ్మెస్ఎంఈ సర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంకా కొంతమంది తడి పొడి చెత్తను వేరు వేరుగా కాకుండా కలిపే ఇస్తున్నారని, దీనిపై పారిశుధ్య సిబ్బందికి కూడా అవగాహన లేనట్లుగా కనిపిస్తోందని, ప్రజలతోపాటు సిబ్బందికి తగిన అవగాహన కల్పించాలన్నారు.తాను నగరంతో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాలలో తడి పొడి చెత్త సేకరణపై ఆకస్మిక తనిఖీలు చేపట్టినప్పుడు మాత్రమే అధికారులు, పారిశుధ్య నిర్వహణ సిబ్బంది స్పందిస్తున్నారని, మిగతా సమయాలలో దృష్టి పెట్టడం లేదన్నారు. ఈ పద్ధతిని విడనాడి స్వచ్ఛ జిల్లా దిశగా తీర్చిదిద్దేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఎంఎస్ఎంఈ సర్వే పురోగతిపై ఆయన మున్సిపాలిటీలు, మండలాల వారీగా సమీక్షిస్తూ, వ్యాపార యజమానుల చిరునామాలను గుర్తించేందుకు విద్యుత్ శాఖ ద్వారా జియో కోఆర్డినేట్ పరికరాలను సిబ్బందికి అందించినప్పటికీ సర్వేను ముందుకు తీసుకువెళ్లడంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు శ్రద్ధ పెట్టడం లేదని అసహనం వ్యక్తం చేశారు. రాబోయే రెండు మూడు రోజుల్లో సరైన ప్రణాళికతో ముందుకు సాగి సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

## గొప్ప మనస్సు చాటుకున్న సిరుగుప్ప ఎమ్మెల్యే బి.ఎమ్ నాగరాజు

**కౌతాళం, మార్చి03(నవభూమి):** కౌతాళం మండలంలోని మెలిగనూరు గ్రామంలో తుంగభద్ర నది తీరాన వెలసిన శ్రీ రామలింగేశ్వర ఆలయ రథ చక్రాల నిర్మాణానికి ఎమ్మెల్యే బి.ఎమ్ నాగరాజు రూ.3 లక్షలు విరాళం అందజేశారు. ఆలయ పీఠాధిపతులకు బి.ఎం కుటుంబ సభ్యులు బి.ఎం మణికంఠ మరియు శ్రీ చూడి ఉలిగయ్య అందించారు. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన రథ చక్రాల నిర్మాణానికి కౌతాళం మండల అధ్యక్షులు చూడి ఉలిగయ్య అల్లుడు మరియు సిరుగుప్ప కాంగ్రెస్ ప్రస్తుత ఎంఎల్ఏ బి.ఎం నాగరాజు 3లక్షల రూపాయిలు ఆలయ పీఠాధిపతులు అందించడం జరిగిందని వారు తెలిపారు. ఎంఎల్ఏ అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నందున్న వారి కుటుంబ సభ్యులు బి. ఎం అంబికమ్మ మణికంఠ, మరియు మన సీనియర్ నాయకులు శ్రీ చూడి ఉలిగయ్య అందచేశారన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, అర్చకులు బి. ఎం కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఉమేష్,పవన్ కుమార్, దేశాయ్ శివ చూడి, కురువ నాగేష్, హనుమంతు, లక్కే గోవిందు, రిషి పాల్గొన్నారు.



## పివి సునీల్ కుమార్‌ని సస్పెండ్ చేయడం హేయమైన చర్య

### బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గుదే రాజారావు



**బాపట్ల – నవభూమి :** పివి సునీల్ కుమార్‌ని సస్పెండ్ చేయడం హేయమైన చర్యగా బావిస్తునామని,ముందస్తు నోటీసులు ఇవ్వకుండా రాజకీయ దురుద్దేశంతోనే సస్పెండ్ చెయడం హేయమైన చర్య అని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గుదే రాజారావు మండిపడ్డారు.భారత సుప్రీంకోర్టు విదేశాలకు వెళ్లే హక్కు వ్యక్తిగత స్వేచ్ఛలో ఒక ప్రాథమిక అంశం అని పునరుద్ఘాటించిందని,ఐపీఎస్ అధికారి సతీష్ చంద్రవర్మ కేసులో ఈ విషయాన్ని ప్రస్తావించిందన్నారు.ఆయనపై శాఖాపరమైన చర్యలు పెండిరగ్‌లో ఉన్నప్పటికీ అంతర్జాతీయంగా ప్రయాణించడానికి మాత్రం అనుమతి లభించిందని తెలిపారు.విదేశాలకు వెళ్లేందుకు తీసుకున్న సెలవులు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని వ్యక్తిగత వ్యయంతోనే అన్ని పర్యటనలూ జరిగాయని ఆయన ప్రభుత్వ నిధులతో ఏమీ విదేశీ పర్యటనలు చేయలేదన్నారు.తన సొంత ఖర్చులతో విదేశీ పర్యటనలు చేస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏమిటి అయన ప్రశ్నించారు.ఆయన విదేశాలకు వెళ్లిన ప్రతిసారీ ఫారిన్ లీవ్ తీసుకున్నారన్నారు.లీవ్ మీద ఏ దేశాలకు ఏ ప్రదేశాలకు వెళ్లాలి అనేది ఆయన ఇష్టం దీనికి ప్రభుత్వానికి ఏమీ సంబంధం ఉండదన్నారు. తెలుగుదేశంపార్టీ పాలనలో 2014-2019 మధ్య ప్రభుత్వమే సునీల్ కుమార్‌ను అధికార పర్యటనలపై ఇజ్రాయెల్,కొలంబియా పంపిందన్నారు. సాధారణంగా యూరప్,యూఎస్ఏలకు ప్రయాణించే చాలా మంది ప్రయాణికులు మధ్య ప్రాచ్య దేశాలలో తమ విమానాలను మార్చుకుంటారు. కనెక్టింగ్ ఫ్లైట్‌ల షెడ్యూల్‌ను బట్టి,వారు కొన్ని గంటలు,ఒక రోజు లేదా అంతకంటే ఎక్కువ సమయం వేచి ఉండవలసి ఉంటుందన్నారు.విదేశీ పర్యటనలో ఏ రోజునా ప్రభుత్వ నిబంధనలను ఆయన ఉల్లంఘించిన దాఖలాలు లేవువని అలాంటప్పుడు ఆయనపై ఎలా చర్యలు తీసుకుంటారని బహుజన సమాజ్ పార్టీ తరుపున డిమండ్ చేశారు.

## యువకుడి అనుమానాస్పద మృతి





**బాపట్ల – నవభూమి :** యువకుడు అనుమానాస్పద మృతి చెందిన సంఘటన సోమవారం పట్టణంలోని సూర్యలంక రోడ్డులో చోటు చేసుకుంది.మృతుడు రాజస్థాన్‌కు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.బాపట్ల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ వద్ద ఉన్న సెల్ పాయింట్‌లో పని చేస్తున్నట్లు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

## మోద కొండమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి 10 వేల రూపాయలను విరాళంగా అందజేసిన భక్తులు



**మాడుగుల :** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన భక్తులు ఆలయ అభివృద్ధికి 10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన జమ్ముల కళ్యాణం కుమారులు జమ్ముల భీమునాయుడు దంపతులు , జమ్ముల నాగేశ్వరరావు దంపతులు , జమ్ముల రామచంద్రరావు దంపతులు కలిసి అమ్మవారి ఆలయ అభివృద్ధికి 10 వేల రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ , ఎంపీటీసీ ముమ్మిన రమణ బాబు , గ్రామ ఉప సర్పంచ్ గెంజీ రాజేష్ కుమార్ , పడాల అప్పల నాయుడు , రాయపురెడ్డి కొండల రావు , శానాపతి గణేష్ , అప్పాన నాయుడు , మజ్జి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెకు పండగేదీ?

**కాకినాడ,(నవభూమి):** పల్లె పండగ పేరుతో ఉమ్మడి తూర్పుగోదా వరి జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అనేక పనులు అప్పుడే నీరసించాయి. బిల్లులు రాకపోవడంతో రెండు నెలలుగా ఎక్కడివి అక్కడే అన్నట్టు ఈసురోమంటున్నాయి. ప్రధానంగా సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి సంబంధించి బిల్లులు ఆలస్యం అవడంతో పలు చోట్ల వీటిని కాంట్రా క్టర్లు నిలిపివేశారు. బిల్లులు వచ్చాక తిరిగి చేద్దా మనే ధోరణితో మధ్యలోనే వదిలేశారు. అటు గోకులాల షెడ్లను తొలుత సొంత నిధులతో ప్రా రంభించిన రైతులు సైతం బిల్లులు రాక లబో దిబోమంటున్నారు. ఒక్క తూర్పుగోదావరి జిల్లా లోనే సుమారు రూ.4 కోట్ల వరకూ బిల్లులు విడుదల కావాల్సి ఉంది. ప్రధానంగా ఉమ్మడి తూర్పుగో దావరి జిల్లా వ్యాప్తంగా రూ.147 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో రూ.110 కోట్లకుపైగా బకాయిలు సీసీ రోడ్లవే కాగా మిగిలినవి గోకులాల షెడ్ల బాకీలున్నాయి. అయితే బకాయిల్లో కేంద్రం నుంచి సగా నికిపైగా, మిగిలినవి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ నుంచి విడుదల కావాల్సి ఉన్నాయి. మరో పక్క రైతులు ముందుకురాని చోట్ల కాంట్రాక్టర్లు నిర్మించిన గోకులాల షెడ్లలో అప్పుడే నాణ్యతా లోపాలు బయటపడుతున్నాయి.

### అధికారులను మర్యాద పూర్వకంగా

# కలిసిన సి విజయలక్ష్మి

- ఎమ్మెల్యే బివి సుభిక్ష పాలనకు అధికారులు సహకరించాలి
- 30వ వార్డు సచివాలయంని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్న విజయలక్ష్మి
- ఎమ్మెల్యే చేసే అభివృద్ధిలో పలుపంచుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నాను - విజయలక్ష్మి



**ఎమ్మిగనూరు,మార్చి 3 (నవభూమి):** మున్సిపల్ అధికారులను మరియు పోలీస్ అధికారులను మర్యాద పూర్వకంగా టిడిపి నాయకురాలు సి విజయలక్ష్మి కలిశారు. టిడిపి నాయకురాలు సి విజయలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని సుందర కరంగా మార్చిన ఘనత ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అని అన్నారు. గత ప్రభుత్వం లో పాలన అస్తవ్యస్తం అయిందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లో నియోజకవర్గం లో జయనాగేశ్వరరెడ్డి అభివృద్ధి పాలనతో గాడిలో పడిందని తెలిపారు. జయనగేశ్వరరెడ్డి అభివృద్ధి లో మేమంతా పలుపంచుకోవడం దళిత మహిళ అయిన మాకు అవకాశం ఇవ్వడం మా అదృష్టం గా భావిస్తున్నం అని ఈ రోజులు యెమ్మిగనూరు చరిత్రలో లిఖించబడతాయని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి న కొద్దీ కాలంలో రోడ్లవిస్తరణ త్రాగునీరు డ్రైనేజి,పట్టణ సుందరికరణ లో జయనగేశ్వరరెడ్డి ఆదేశాలతో అధికారులు నిమగ్నం కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారున్నారు అని విజయలక్ష్మి తెలిపారు.కానీ కొంతమంది అధికారులు ఇంకా వైసీపీ ముసుగులోనే ఉన్నారని సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే మా ఎమ్మెల్యే మంచినే చూసారు చెడుని కూడా చూడాల్సి వస్తుందని సామాన్య ప్రజలు అంటే ప్రాణం ఇచ్చే కుటుంబం బి వి కుటుంబం అని సామాన్య ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎమ్మెల్యే సహించరని విజయలక్ష్మి హెచ్చరించారు. ముప్పై వార్డ్ సచివాలయం ని సందర్శించి అధికారులతో సమస్యల పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.సమస్యల పట్ల అధికారులు స్పందించి సహరించాలని కోరారు. కార్యక్రమం లో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను

# నాణ్యతగా పరిష్కరించాలి

- వాట్సాప్ గవర్నెన్స్‌పై విస్తృతంగా అవగాహన కల్పించాలి
- పారదర్శకమైన పరిపాలన అందించాలి
- జిల్లాలో వసతి గృహాలను బాగు చేసే కార్యక్రమం మొదలుపెట్టాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




**అనంతపురం, మార్చి 03 : నవభూమి** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ఆర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 330 ఆర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ప్రత్యేక దృష్టి సారించి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ని మొదలు పెట్టడం జరిగిందని, వాట్సాప్ గవర్నెన్స్ పై త్వరలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఐవిఆర్ఎస్ కాల్స్ చేయడం జరుగుతోందని, పెన్షన్లు ఇచ్చేటప్పుడు డబ్బులు తీసుకున్నారా, సక్రమంగా ఇస్తున్నారా లేదా ఆలస్యం చేస్తున్నారా, అంటూ పలు వివరాలు ఆరా తీస్తున్నారన్నారు. అక్కడ వచ్చిన పలు సమస్యలు తెలుసుకుని దానిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు పారదర్శకమైన పరిపాలన అందించాలన్నారు. ఐవిఆర్ఎస్ కాల్స్ వచ్చినప్పుడు సమస్య ఏంటి కనుక్కోవాలని, వాటిని పరిష్కరించాలన్నారు. కొన్ని కార్యాలయాలకు సంబంధించిన నివేదికలు వచ్చాయని, సమయానికి కార్యాలయాలకు వెళ్లడం లేదని, జిల్లా కార్యాలయంలో జిల్లా అధికారి ముందు సమయానికి రావాలని, కార్యాలయాల సమయాల్లో క్షేత్రస్థాయి అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉండాలన్నారు. తాను కూడా కార్యాలయంలో అందుబాటులో ఉంటానని, జిల్లా అధికారులు కూడా కార్యాలయాల్లోఅందుబాటులో ఉండాలని, క్షేత్రస్థాయి అధికారులు కూడా సమయపాలన పాటించేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో హాస్టల్స్ బాగు చేసే కార్యక్రమం మొదలుపెట్టాలని, మండల ప్రత్యేక అధికారులు హాస్టల్స్ తనిఖీ ప్రారంభించాలని, హాస్టల్స్ అభివృద్ధికి మినరల్ ఫండ్స్ నుంచి నిధులు ఇవ్వడం జరిగిందని, వారు హాస్టల్ ని అడాప్ట్ చేసుకోవాలని, హాస్టల్లో పిల్లలు ఏం చేస్తున్నారు అనేది తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయాలన్నారు. కలెక్టరేట్ ని కూడా బాగు చేసే కార్యక్రమం చేపట్టాలన్నారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కింద రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కార్యాలయాలను బాగు చేయాలని మూడవ శనివారం కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఆయా శాఖల అధికారులు వారి వారి కార్యాలయాలను, ఆవరణాలను బాగు చేసుకోవాలన్నారు. కొన్ని కార్యాలయాలు ఐఎస్ఓ సర్టిఫికెట్స్ ని చేయించడం జరిగిందని, ఇతర కార్యాలయాలు కూడా పరిశుభ్రత పాటించాలని, అనవసరమైన కాగితాలను, చెత్తను తొలగించాలని, ప్రతి ఒక్కరు వారి టేబుల్స్ ని శుభ్రం చేయాలని, అధికారుల ప్రవర్తనల్లో మార్పు రావాలన్నారు. ఇందుకు సంబంధించి ర్యాండంగా జిల్లా కార్యాలయాలను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో



వివిధ కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులు పనిచేయాలన్నారు. ఇందులో ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు అన్ని శాఖల అధికారులు సహకారం అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామాల్లో తాగునీటి నాణ్యతను ఆర్డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాకి సంబంధించి ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్ అధికారులు పెండింగ్ బిల్లుల గురించి తెలియజేయాలని, వాటి మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. వేసవిలో పశువులకు కూడా సరిపడే నీరు అందుబాటులో ఉంచాలని, ఇందుకోసం ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఏడు మండలాలను కరువు మండలాలుగా ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో నీటి పరీక్షలు జరగాలన్నారు. ఎక్కడా తాగునీటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి సైలజ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డ్వామా పీడీ సలీమ్ భాష, డిటిసి వీర్రాజు, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, ఎల్డిఎం నర్సింగరావు, డిపిఓ నాగరాజునాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డీసీఓ అరుణకుమారి, హార్టికల్చర్ డీడీ నరసింహారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలకు తరలివచ్చిన దరఖాస్తు దారులు

**కోసిగి.మార్చి 3(నవభూమి)** మండల కేంద్రమైన కోసిగి ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన బీసీ కార్పొరేషన్ రాయితీ రుణాలకు సంబంధించి కోసిగి స్టేట్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూ లకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులు భారీగా తరలివచ్చారు. స్టేట్ బ్యాంక్ మేనేజర్ కార్తీక్ ఎంపిపి లవకుశ ఈరన్న, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో దరఖాస్తుదారుడు చేసుకున్న యూనిట్ పై ఇంటర్వ్యూ జరపడం జరిగింది..అలాగే వారికున్న ప్రామాణికం ఆధారంగాను, వారి అర్హత ను బట్టి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు తెలిసింది..నేడు అనగా మంగళవారం నాడు సైతం గ్రామీణ బ్యాంకు, మరియు కెనరా బ్యాంకు, వారికి సంబంధిత బ్యాంకు మేనేజర్ వారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించ బడునని ఎంపిడిఓ తెలిపారు. కాగా కోసిగి మండల పరిధిలోని అన్ని గ్రామములనుండి మూడు బ్యాంకులకు కలిపి మొత్తం 526 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. కోసిగి మండలానికి 50 యూనిట్లకు సంబంధించి రాయితీ ఋణాలు 94.50 లక్షలరూపాయలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు.



## అంతర్జాతీయ క్షయ వ్యాధి జిల్లా స్థాయి సదస్సు





**బాపట్ల – నవభూమి :** అంతర్జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రామకృష్ణాపురంలోని పేర్లి సునీల్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్‌లో జిల్లా స్థాయి సదస్సును సోమవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డిఎల్ఎటిబి వైద్య అధికారి డాక్టర్ సాధిక్ హాజరై అంతర్జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని క్షయ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించినచో పూర్తిగా నిర్మూలించ వచ్చని పేర్కొన్నారు.హెచ్ ఈఓ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ రెండు వారలకు మించి దగ్గు, జ్వరం ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తించాలని సూచించారు.కళాశాల చైర్మన్ పేర్లి సునీల్ మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థినులు నిబద్ధతతో పనిచేసి క్షయ వ్యాధిని తరిమి కొట్టలన్నారు.నర్సింగ్ విద్యార్థినులుకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహం,మల్లికార్జునరావు, నరేంద్రబాబు,ప్రపుల్ల,దీప్తి,కార్తీక్, ధనుంజయరావు,మేరి,కళాశాల సిబంది రత్నాకర్,ఆశా,సుష్మా,వాసంతి,అంజమ్మ,పిఎస్‌కే కాలేజ్,బీఎస్సీ నర్సింగ్, సుశీల స్కూల్ ఆఫ్ జిఎన్ఎం విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆటోలో నుంచి పార్శిల్‌ను దించుతుండగా అనుకోని ఘటన..

**కాకినాడ, (నవభూమి):** నగరంలోని వార్పు రోడ్డులో బాలాజీ ట్రాన్స్‌పోర్టు షాపులో పేలుడు సంభవించింది. హైదారాబాద్ నుంచి వచ్చిన ఓ పార్శిల్‌ను దించుతుండగా ఒక్కసారిగా పేలింది. ఈ ప్రమాదంలో అక్కడే ఉన్న కూలీల్లో ఐదుగురికి గాయాలవగా.. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఘటనాస్థలిని పరిశీలించారు. పార్శిల్‌లో ఏముంది అనే దానిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. మొత్తానికి పార్శిల్‌లో ఏ ముంది.. ఎందుకు పేలుడు జరిగింది అనే దానిని పోలీసులు గుర్తించారు.ఈరోజు (సోమవారం) ఉదయం బాలాజీ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి వచ్చిన పార్శిల్ లోడ్‌ను పలువురు కూలీలు ఆటోలో నుంచి కిందకు దించుతున్నారు. ఈ క్రమంలో ఓ కార్మికుడు పెద్ద పార్శిల్‌ను లారీ నుంచి తీసి భుజాన వేసుకుని కిందకు దించుతుండగా ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఏం జరిగిందో తెలుసుకునే లోపే పలువురు కూలీలు గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పార్శిల్ దించుతున్న కూలీకి మాత్రం కాళ్లు, చేతులు పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని కాకినాడ జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందజేస్తున్నారు. విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకుని విచారణ చేపట్టారు. హైదరాబాద్ నుంచి పార్శిల్ వచ్చినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

## ఫాసిస్టు విధానాలను వ్యతిరేకించండి

**రాజమహేంద్రవరం (నవభూమి):** ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా సమరశఖం పూరించాలని ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక చందా సత్రంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్, ఎం.ఏసు అధ్యక్షతన జరిగిన రెండు ఐఎఫ్‌టీయూ విలీన సభకు ఆయన ముఖ్యవక్తగా విచ్చే సి మాట్లాడారు. కార్మికవర్గం తరతరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను బీజేపీ ప్రభుత్వం హరిస్తోం దని ధ్వజమెత్తారు. ఏప్రిల్ నుంచి లేబర్ కోడ్‌లు అమలు చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటిస్తోందని, అదే జరిగితే కార్మికులు సమస్యల విషవలయంలో చిక్కుకుంటారని, ఉపాధికి రక్షణ కరువవుతుందన్నారు. దేశాభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధిగా ఉండాల ని, కాని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని ఆరోపించారు. అనం తరం రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్, కార్యదర్శి ఆర్. మోహన్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు ఎం.దు ర్గాప్రసాద్, ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు మాట్లాడారు. ప్రజాపోరాటాలతో దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడిగా పి.ప్ర సాద్‌ను, ప్రధాన కార్యదర్శిగా కె.పోలారి, ఐదు గురు ఉపా?ధ్యక్షులు, ఐదుగురు కార్యదర్శులు, ఒక కోశాధికారి, 28 మంది కమిటీ సభ్యులుగా కార్యవర్గాన్ని ఎంపిక చేసి ఏకగ్రీవం చేశారు. తొలుత నగరంలో సుబ్రహ్మణ్యం మైదానం నుం చి భారీ ర్యాలీగా చందా సత్రానికి చేరుకున్నారు. సభలో అరుణోదయ కళాకారుల విప్లవ గీతాలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో పలు జిల్లాల నుంచి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు




**బాపట్ల – నవభూమి :** ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరిగేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు.సోమవారం చీరాలలోని ఎకెపి డ పికె జూనియర్ కళాశాల,వి.ఆర్.ఎస్ డ వై.ఆర్.ఎన్ కళాశాలలోని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షా కేంద్రాలను అడిషనల్ ఎస్పీ స్వయంగా సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని,పరీక్ష పూర్తయిన తరువాత సీల్ వేసిన సమాధాన పత్రాలను తగిన ఎస్కార్ట్‌తో సంబంధిత కార్యాలయాలకు చేర్చాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాలలో సోమవారం నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రతి ఒక్క పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. దగ్గరలో ఉన్న జిరాక్స్ షాప్‌లు,ఇంటర్నెట్ సెంటర్‌లను పరీక్షలు జరుగుతున్న సమయంలో మూసివేయాలని ఆదేశించామని తెలిపారు.పరీక్ష కేంద్రాలలోకి ప్రవేశించే ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించడం జరుగుతుందన్నారు.సెల్ ఫోన్‌లు,స్మార్ట్, డిజిటల్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు.ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నామని అడిషనల్ ఎస్పీ తెలిపారు.

## వెహికల్ యార్డ్.. మాయాజాలం



**రాజమహేంద్రవరం (నవభూమి):** రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ వెహికల్ యార్డ్ ఒక మాయాజాలంగా మారింది. దీనితీరు మార్చడం ఎవ్వరి తరం కావడం లేదు. అవినీతి అక్రమాలకు అడ్డాగా వెహికల్ యార్డ్ మారిపోయింది. రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ వాహనాల నిర్వహణ నిమిత్తం క్వారీ సెంటర్‌కు సమీపంలో వెహికల్ యార్డ్‌ను ఏర్పాటు చేశారు. ఏడాది క్రితం కార్పొరేషన్‌కు 118 వాహనాలు వచ్చాయి. వాటిలో 30 ట్రాక్టర్లు, 40 సీఎన్‌జీ ఆటోలు, 10 చిన్న కాంపేక్టర్లు, 6 బిగ్ కాంపేక్టర్లు, 6 టిప్పర్లు, 4 జేసీబీలు, 6 వాటర్ ట్యాంకర్లు, 6 వాటర్ ట్రాక్టర్లు, ఉన్నాయి. ఆయా వాహనాల నిర్వహణ, మరమ్మతులు, కండిషన్‌లో పెట్టడం, వాహనాలను రాత్రికి అక్కడే నిలుపుదల చేయడం వంటి వాటికి కేంద్రంగా వెహికల్ యార్డు ఉంది. కాని ఈ యా ర్డును పట్టుకొని కొందరు తమకు అనుకూలంగా మలుచుకుని చక్రం తిప్పుతున్నారు.రిపేర్ల పేరుతో దోపిడీ యార్డులో వాహనాల మరమ్మతుల స్కాం జరుగుతున్నట్టు విమర్శలు వ్యక్తమౌతున్నాయి. . రీపేర్లకు వచ్చిన వా హనాలను తొలుత పక్కన పెట్టి ఉంచాలి. రూ.లక్ష దాటితే ఆన్‌లైన్ టెండర్ ప్రక్రియ నిర్వహించాల్సి వుంటుంది కాబట్టి రూ.90 వేల లోపు మరమ్మతుల ఎస్టీమేట్లు చూపించి రిపేర్ల పేరుతో పైపై మెరుగులు దిద్ది కొన్నింటిని తెరపైకి తెచ్చి బిల్లులు చేసుకుంటున్నారు. దీంతో ఆ వాహనాలు కొద్దిరోజులకే తిరిగి మళ్లీ రిపేర్లకు గురై షెడ్డుకుపోతున్నాయి. సుమారు 10 ఆటోలు షెడ్డులో పెట్టారు. చిన్న కాంపేక్టర్ ఆరునెలలుగా మూలన పడింది. దానికి రూ.లక్ష లోపు ఖర్చు అవుతుంది. నామినేషన్ నిమిత్తం వదిలేసారు. ఇందులో వెహికల్ యార్డు ఇన్‌చార్జి.. వారికి తెలిసిన మెకానికర్లతో కుమ్మక్కైనట్టు తెలిసింది. వాహనాలను కూడా ఒకరికి మాత్రమే రిపేర్లకు ఇవ్వడం, సదరు మెకానికర్ నెమ్మదిగా ఒక్కో వాహనం రిపేరు చేయడంతో మిగిలిన వాహనాలు అలానే నిలిచిపోతున్నాయి. దీంతో చెత్త తరలింపులో వాహనాల కొరత ఏర్పడి ఇబ్బందులు ఎదురౌతున్నాయి. అలా కాకుండా మరమ్మతుకు గురైన వాహనాలను నలుగురు మెకానికర్లకు అప్పగిస్తే అన్ని వాహనాలు ఒక్కసారే మరమ్మతులు పూర్తిచేసుకుని బయటకు వస్తే చెత్తసేకరణ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

## అంజన్న వైభవం



**కుందుర్పి, (నవభూమి):** మండలంలోని వడ్డీపాలెం గ్రామంలో వెలిసిన గుడిబండ ఆంజనేయస్వామి రథోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. 11 గంటలకు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య రథోత్సవం ప్రారంభమైంది. కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తుడు.. రథోత్సవంపై హెలికాప్టర్ ద్వారా పూలవర్షం కురిపించారు. వేలాదిమంది భక్తులు.. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మాట తప్పడం వైసీపీకే చెల్లు

**అనంతపురం, (నవభూమి):** తప్పుడు మాటలు చెప్పే సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదని, మాట తప్పడం.. మడమ తిప్పడం వైసీపీకే చెల్లు అని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డిపై టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, సీనియర్ నాయకుడు ముంటిమడుగు కేశవరెడ్డితో కలిసి వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ.. ఐదేళ్ల పాలనలో ఏనాడైనా ప్రాజెక్టులకు ఒక్క పైసా విదిల్చారా..? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదటిసారిగా పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రాజెక్టులకు వేలకోట్లు నిధులు కేటాయించిన విషయాన్ని మరిచిపోయి అనంత వెంకటరామిరెడ్డి విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యే రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హెూదాలో పయ్యావుల కేశవ్ చొరవను అభినందించాలని వైసీపీకి హితవు పలికారు. వైసీపీ మాదిరిగా తప్పుడు మాటలు చెప్పి కూటమి ప్రభుత్వం దగా చేయలేదన్నారు. రాయలసీమకు అన్యాయం చేసింది జగనరెడ్డే అన్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు అమలుకు నోచుకున్నాయంటే అది తెలుగుదేశం హయాంలోనే అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన ప్రతిఒక్కరకి లబ్ధి చేకూరుతుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్రంతో కలిపి ఏడాదికి రూ. 20వేలు త్వరలో అందించబోతున్నామన్నారు. వైసీపీ పాలనలో కేంద్రం సొమ్ముతో కలిపి రూ. 13,500 ఇస్తే... తమ ప్రభుత్వం రూ. 20 వేలు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదన్నారు. మీ హయాంలో వారికి డీఏలు, ఐఆర్‌లు ఇచ్చారా..? ఎవరు మోసం చేశారో అందరికి తెలుసు అన్నారు.




### మూడో రోజు అత్యంత వైభవంగా పెద్దింట్లమ్మ

## ఆలయంలో భక్తుల తాకిడి

◆ అమ్మవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు





**కైకలూరు (దెందులూరు) నవభూమి:** రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచి పేరుపొందిన అమ్మలకే అమ్మగా చల్లని తల్లిగా కొల్లేటి ప్రజల ఆరాధ్య దైవంగా అమ్మలకే అమ్మగా పెద్దింటి అమ్మగా కొల్లేటికోటలో భక్తులకు దర్శనమిస్తున్న పెద్దింటమ్మ తల్లి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కనుల పండుగగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి మూడవ రోజు కృష్ణా పశ్చిమగోదావరి జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు రావడంతో ఆలయానికి భక్తులు తాకిడి ఎక్కువయింది .పెద్దింట్లమ్మ తల్లి ఆలయ అర్చకులు పరమేశ్వర శర్మ పెద్దింట్లమ్మ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భుజబలపట్నం గ్రామానికి చెందిన సయ్యపురాజు గుర్రాజు జానకి దంపతులు రుద్రరాజు సుబ్రహ్మణ్య రాజు వాసవి శైలజ దుర్గాంబికా దంపతులు నైవేద్యం సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు పెద్దింట్లమ్మ దేవస్థానం ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ దగ్గరుండి భక్తులకు చిన్నారులకు పాలు మజ్జిగ త్రాగునీరు అందే విధంగా భక్తులందరూ అమ్మవారు దర్శించుకునే విధంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు సైతం అమ్మవారి దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా గట్టి చర్యలు తీసుకోవడంతో పెద్దింటి అమ్మ తల్లిని భక్తులు దర్శించుకుని వెళు _న్నారు

### అక్రమ ఇసుక తవ్వకాలను

## నిరోధిస్తాం:జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం మార్చి 3.(నవభూమి)** అంబెద్కర్ కోనసీమ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు మరియు రవాణాపై ప్రత్యేక తనిఖీలు చేపడుతూ అక్రమంగా ఇసుక తరలింపు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా నిరోధించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం కమిటీ సభ్యులతో నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో భవన, రోడ్లు నిర్మాణ రంగాల డిమాండ్ కు అనుగు ణంగా ఇసుకను సరఫరా చేస్తూ స్టాక్ పాయింట్లలో వర్షాకాలంలో భవన నిర్మాణాలకు అవసరమైన సుమారు 25 లక్షల టన్నుల ఇసుకను నిల్వ చేయాలని ఆదేశించారు. అనధికారకంగా గోదావరి నదిలో ఇసుక త్రవ్వకాలు చేపట్టి అక్రమంగా తరలిస్తున్నట్లు ప్రతికూల వార్తలు వస్తున్న నేప థ్యంలో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని సెమీ మెకానైజ్డ్ రీచులలో వారం రోజుల్లో ఇసుక త్రవ్వకాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఇసుక తవ్వకాలు కొరకు ఐదు రీచ్ లను ప్రతిపాదించి ప్రజాభిప్రాయాన్ని సేకరించడం జరిగిందని వీటి పర్యావరణ అను మతులు కొరకు కాలుష్య నియంత్రణ మండలి జిల్లా స్థాయి అధికారి కృషి చేయాలని ఆదే శించారు. ప్రస్తుతం తవ్వకాలు జరుగుతున్న రీచులలో గుర్తించిన ఇసుక నిల్వల కొరకు పూర్తిగా తవ్వకాల నిర్వహించి స్టాక్ పా యింట్లలో నిల్వలు చేయాలని ఆదేశించారు. విశాఖపట్నం జిల్లా యంత్రాంగం జిల్లాలో భవన నిర్మాణాల వరకు ఒక రీచ్ ను కేటాయించాలని కోరిందని ఆ మేరకు పొడగట్లపల్లి ఇసుక రీచును విశాఖపట్నం జిల్లా భవన నిర్మాణ రంగానికి కేటాయించడం జరుగుతుందన్నారు. అక్రమ రవాణా అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ బృందంలో సభ్యులుగా ఉన్న రవాణా పోలీసు రెవెన్యూ అధికారులు వారానికి కనీసం రెండు సార్లు అక్రమ ఇసుక రవాణా పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. స్థానిక వినియోగదారులు బల్క్ వినియోగదారులకు ఒక క్రమ పద్ధతిలో ఇసుకను సరఫరా చేయాలని ఎక్కడా ఇసుక సరఫ రాలో లోటుపాట్లకు ఆస్కారం లేకుండా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి ఎల్ వంశీధర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాస రావు. కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ శంకర్రావు ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ కృష్ణారెడ్డి డిపిఓ శాంత లక్ష్మి మత్స్యశాఖ జిల్లా అధికారి ఎన్ శ్రీనివాసరావు రియాల్టీ ఇన్స్పెక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే కౌతాళంకి వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేయిస్తాం

◆ రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం ◆ జగన్‌కి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలి
◆ జగన్‌కి ప్రజలు శ్రేయస్సు కంటే పదవులే ముఖ్యం ◆ ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హెూదాను కోరుకోవడం జగన్ అవివేకం

**కౌతాళం, మార్చి03(నవభూమి):** త్వరలోనే కౌతాళంకి వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేయిస్తామని, రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఆదోని డివిజన్ ఇంచార్జ్ హైకోర్టు సీనియర్ అడ్వకేట్ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. కౌతాళం మండల కేంద్రం అక్కమ్మ తోట నందు సోమవారం భారతీయ జనతా పార్టీ కౌతాళం మండల అధ్యక్షులు వెంకన్న ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఆదోని డివిజన్ ఇంచార్జ్ హైకోర్టు సీనియర్ అడ్వకేట్ పురుషోత్తం రెడ్డి , బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ కౌతాళం మండలానికి మండలానికి వంద పడకల హాస్పిటల్ ను మంజూరు చేయిస్తామని, ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలన్నిటిని బిజెపి ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకొని వెళ్ళామని, ఆయనను కౌతాళం మండలానికి పిలిపించి వంద పడకల హాస్పిటల్ ను త్వరలోనే మంజూరు చేయించి నిర్మిస్తామని తెలిపారు.అదేవిధంగా 2014 ఎన్నికల్లో వైసీపీకి ఆంధ్రప్రదేశ్ లో 68 సీట్లు తెలంగాణలో 2 సీట్లు ప్రజలు గెలిపించడం జరిగిందన్నారు.అప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రధాన ప్రతిపక్ష హెూదాలో ఉండి అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా ఉన్నాడని, 2019 ఎన్నికల్లో ప్రజలు 155 సీట్లను వైసిపికి కట్టబెట్టిన అప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా మూడు రాజధానులను చేస్తానంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మూడు ముక్కలాటగా చేశాడన్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 164 సీట్లను ప్రజలు గెలిపించడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు అహర్నిశలు కూటమి ప్రభుత్వం కృషి చేస్తూ ఉందన్నారు. అదేవిధంగా ఈ ఎన్నికల్లో వైసిపిని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. వైసిపి పార్టీకి అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హెూదా ఇవ్వాలంటే కనీసం 18 సీట్లను గెలవాలని,11 సీట్లకు పరిమితమైన జగన్మోహన్ రెడ్డికి పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హెూదా ఎందుకు ఇస్తారన్నారు. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డికి ప్రజలు శ్రేయస్సు కంటే పదవులే ముఖ్యమన్నారు. జగన్ కి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని అదేవిధంగా ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హెూదాను కోరుకోవడం జగన్ అవివేకమన్నారు. ఇంతకుముందున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ,రాజధాని లేని రాష్ట్రంగా చేశారు మరియు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో శూన్యంగా మారిందన్నారు. రాష్ట్రంలో బిజెపి జనసేన టిడిపి కూటమి పార్టీలకు ప్రజలు ఇంత గొప్ప విజయాన్ని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌతాళం మండల అధ్యక్షులు వెంకన్న, కోసిగి మండల అధ్యక్షులు రాముడు, నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## పట్టభద్రుడు ఎవరో!



**రాజమహేంద్రవరం, (నవభూమి):** ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కి ంపు సోమవారం ఉదయం ప్రారంభం కానుం ది. ఈ మేరకు ఏలూరు సర్ సీఆర్ రెడ్డి ఇంజ నీరింగ్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశా రు. ఫలితం వెలువడే వరకు అత్యంత అప్ర మత్తంగా ఉండాల్సిందిగా ఓట్ల లెక్కింపు సిబ్బందిని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ జరుగుతున్న తీరును రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పర్యవేక్షిస్తారు.అభ్యర్థుల పక్షాన ఏజెంట్లు సైతం కౌంటింగ్‌కు హాజరవుతారు. ఈ ఓట్ల లెక్కింపు కాస్త సుదీర్ఘంగానే కొనసాగబోతోంది. లెక్కింపు ఒక కొలిక్కి వచ్చేసరికి 36 గంటలు లేదా ఆపై బడి సమయం పడుతుందని భావిస్తున్నారు.నేడు ఓట్ల లెక్కింపు..పట్టభద్రుల నియోజకవర్గ ఓట్లను సోమ వారం లెక్కించనున్నారు.గత నెల 27న పోలింగ్ జరగ్గా 2 లక్షల 18 వేల 902 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ ఎన్నిక లను అత్యంత ప్రతిష్టాత్మకంగా అ?ధికార పక్షం భావిస్తోంది.పోలింగ్ సమయంలోనే నువ్వానేనా అనే ప్రచారం సాగింది. ఈ నేప?థ్యంలో గత ఐదు రోజులుగా పోటీ చేసిన 35 మంది అభ్య ర్థులతో పాటు, వారి అనుచరులు ఫలితం కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. సాధా రణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ పట్టభద్రుల నియోజకవర్గంలో ప్రాధాన్యతా ఓటు ప్రకారం కొనసాగుతుంది.ఈ ప్రక్రియ అత్యంత సంక్లిష్టం కావడంతో కౌంటింగ్ సిబ్బందికి తగినంత శిక్షణ ఇచ్చారు. సోమవారం ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఉద యం 6.30 గంటల్లోపే నిర్దేశిత ప్రాంతాలకు చేరుకోవాల్సిందిగా సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఓట్ల లెక్కింపు సిబ్బంది, టేబుల్స్ సూపర్‌వైజర్లు, రోల్ ఇన్‌చార్జులు, పర్యవేక్షణా ధికారులు తమ పరిధిలో బాధ్యతలు నిర్వర్తిం చాల్సిందిగా ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు తెరిచే సమయంలో కట్టలు కట్టడం, ఆ తర్వాత లెక్కించే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటిం చాల్సిందేనని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెట్రి సెల్వి ఆదేశించారు. ఈ మేరకు జూమ్ కాన్ఫ రెన్స్‌ను నిర్వహించి మార్గనిర్దేశం చేశారు.

## అన్నీ మంచి రోజులే..!



**బొమ్మనహాళ్, (నవభూమి):** తుంగభద్ర ఎగువ కాలువ(హెచ్చెల్సీ) మరమ్మతుల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకుంది. ఈక్రమంలోనే గత ప్రభుత్వ ఆంక్షలను ఎత్తేస్తూ రూ.37 కోట్ల నిధులు మంజూరు చేసింది. ప్రతి ఏటా కాలువలో కేటాయింపు జలాలను సరిహద్దు నుంచి పీఏబీఆర్ వరకు తీసుకెళ్లేందుకు అధికారులు కుస్తీలు పట్టే పరిస్థితి ఉండేది. కనీసం ప్రమాదకర పరిస్థితులు నెలకొన్న చోటుకైనా నిధులు కేటాయించాలని పలు సంద ర్భాల్లో గత ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోలేదు. దీంతో అధికారులు, అన్నదాతలు సాగునీటి కోసం నానా హైరానా పడేవారు.సంఘాలదే బాధ్యత నీటిపంపిణీ వ్యవస్థలో అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే. సాగునీటి సంఘాలు కీలకం కానున్నాయి. నీటి సరఫరా సమస్యల పరిష్కారంలో సంఘాలు క్షేత్రస్థాయిలో నిత్యం రైతులకు అందు బాటులో ఉంటాయి. ఏ కాలువలపై సమస్య తలెత్తినా అధికారుల కంటే ముందు సంఘాల సభ్యులు ముందు ఉంటారు. ఎక్కడైనా కాలువలకు గండి పడినా, కట్టలు పగిలిపోయినా, నీటి పారుదలకు సమస్యలు ఏర్పడినా వెంటనే సంఘాలు స్పందించి సమస్యలను పరిష్కరిస్తాయి. సంఘాలు పటిష్టంగా పనిచేస్తే నీటికష్టాల నుంచి రైతులు గట్టెక్కే అవకాశం ఉంటుంది. సాగునీటి కాలువల నిర్వహణను వైసీపీ ప్రభు త్వం ఐదేళ్లు గాలికొదిలేసింది. కాలువల మరమ్మతులకు ఇవ్వాల్సిన నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించుకుంది. రైతులు ఏటా నీటి తిరువా చెల్లిస్తారు. అయినా సాగునీటి సంఘాలకు వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా, సంబంధిత అధికారులకే నీటి సంఘాల బాధ్యతలను అప్పగించింది.

## టీచర్లతోనే విద్యార్థుల్లో మార్పు

**అనంతపురం (నవభూమి):** విద్యార్థుల శాస్త్రీయ వైఖరిని, ఆలోచనా దృక్పథాన్ని టీచర్లు మార్చగలరని సమగ్రశిక్ష ఏపీసీ శైలజ పేర్కొన్నారు. స్థానిక ఆర్ట్స్ కళాశా లలో ఆదివారం జిల్లా ఫిజికల్ సైన్స టీచర్స్ ఫోరం, సీకెదాస్ అకాడమీ ఆధ్వర్యంలో సైన్స సెమినార్ -2025 నిర్వహించారు. సమగ్రశిక్ష ఏపీసీ శైలజ ముఖ్యఅతిథిగా, హెల్త్‌కేర్ కన్స ల్టెంట్ డాక్టర్ మురళీధర్, వరంగల్ ఎనఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రయ్య ప్రధాన వక్తలుగా హాజరై మాట్లాడారు. ఏపీసీ శైలజ మాట్లాడు తూ...నిత్య జీవితంలో పిల్లలు శాస్త్రీయ కోణంలో ప్రతి అంశాన్ని చూసేలా, టీచర్లతో పాటు తల్లిదండ్రులు నేర్పించాలన్నారు. మురళీ ధర్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో టీచర్ల పాత్ర చాలా కీలకమైందన్నారు. రామచంద్ర య్య మాట్లాడుతూ... విద్యార్థులను బాల్యం నుంచే మానవతావాదులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో టీచర్లు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్, డీసీఈబీ కార్యదర్శి గంధం శ్రీనివాసులు, ఎనజీసీ ప్రాంతీయ సమన్వయ కర్త ఆనందభాస్కర్‌రెడ్డి, సైన్స ఫోరం ప్రతినిధులు మధుసూధన, వెంకటరంగయ్య, మదనమోహన, రామచంద్ర, ఓబుళరెడ్డి, రాము, సదాశివయ్య తదితరులు పాల్గొన్నారు.

